

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 28 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 20




# లెక్క... చెప్పాలి పక్కా..!

గెలిచినా, ఓడినా లెక్క తప్పని సరి

ఫలితాలు వెలువడిన 45 రోజుల్లో లేదంటే అనర్హత వేటు

2014 లో అనర్హత వేటు వేసిన ఎన్నికల సంఘం

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు లెక్క పక్కా చెప్పాలి. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుండి 45 రోజుల్లో లెక్కలు చూపాలి. లేదంటే అనర్హత వేటు తప్పదని అధికారులు పేర్కొంటున్నారు. 2014 ఎన్నికల సమయంలో పెట్టిన ఖర్చు లెక్క చూపలేదని ఎన్నికల సంఘం అనర్హత వేటు వేసింది. దీంతో ఈసారి ఎన్నికల ఖర్చు లెక్క చూపేందుకు అభ్యర్థులు దృష్టి సారించారు. టీ, టిఫిన్, పత్రిక ప్రకటనలు, నమూనా బ్యా లెట్, కరపత్రాలు, ప్లెక్సీలు, ప్రచార రథం, డ్రైవర్ బత్తా, భోజనం,

మిగతా 2లో..

## మారుమూల పల్లె నుంచి మైదానం వరకు

జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికైన గిరిజన యువతి



2 లో



గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను


## వెంటనే సిద్ధం చేయాలి

పుష్కర ఘాట్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

4 లో

మోడల్ రాకెట్ ట్రయల్ రన్

## విజయవంతం



2 లో




2 లో

## గ్రేటర్ వరంగల్ కు వంద ఎలక్ట్రిక్ బస్సులు

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్టీసీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

## నిట్ లో హీరో నిఖిల్, హీరోయిన్స్ నభ, సంయుక్త మేనన్

2 లో



## గ్రేటర్ వరంగల్ కు వంద ఎలక్ట్రిక్ బస్సులు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్టీసీ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం




హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా రవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని, బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం, నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన వంద ఎలక్ట్రిక్ బస్సులు గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తాయన్నారు. మడికొండలో ప్రతిపాదిత ఐదెకరాల స్థలాన్ని ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా హనుమకొండ చౌరస్తా బస్ బే అభివృద్ధి చేయడంపై ఆర్టీసీ, కుడా అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. కాజీపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ అంశాలపై సమీక్షించారు. సమావేశంలో డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, మధు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మారుమూల పల్లె నుంచి మైదానం వరకు


### జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికైన గిరిజన యువతి



కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య): అకుంఠిత దీక్ష, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించింది గంగారం మండలంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన యువతి. గంగారం మండల కేంద్రానికి అత్యంత దూరంలో ఉన్న తిరుమలగండి గ్రామానికి చెందిన తాటి కృష్ణవేణి, తన ప్రతిభతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ) జట్టులో చోటు సంపాదించి, జాతీయ స్థాయి బీసీసీఐ వన్డే మహిళా టోర్నీకి ఎంపికైంది.

### మంత్రి సీతక్క ప్రోత్సాహం

కృష్ణవేణి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఆమెకు వెన్నుదన్నుగా నిలిచారు. మంత్రి ఆదేశాల మేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కృష్ణవేణిని కలిసి ఘనంగా సత్కరించారు. మంత్రి సీతక్క తరపున కృష్ణవేణికి తక్షణ సాయంగా పది వేల రూపాయల నగదును అందజేశారు. భవిష్యత్తులో కృష్ణవేణికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను మంత్రి అందిస్తారని జాడి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో రాణించి, త్వరలోనే భారత ఇంటర్నేషనల్ క్రికెట్ జట్టులో కూడా చోటు సంపా దించాలని నాయకులు ఆకాంక్షించారు. అడవిలో వికసించిన ఆణిముత్యంలా కృష్ణవేణి తన ప్రతిభను చాటుకుంది. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని జాడి వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం సర్పంచ్ గుంట రామారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం సమ్మయ్య, కంగాల శీను, వెంకన్న, మోహన్ రావు, అశోక్, సురేష్, బాలకృష్ణ, పల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ రాకెట్ ట్రయల్ రన్

# విజయవంతం

హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి బండు వద్ద మోడల్ రాకెట్ ట్రయల్ రన్ శుక్రవారం విజయవంతంగా ప్రయోగించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మోడల్ రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ కోసం ఏర్పాట్లు చేయగా భద్రకాళి చెరువు లోని ఐలాండ్ వద్ద నమూనా రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. మోడల్ రాకెట్ రూపకర్త శశాంక్ భూపతి ట్రయల్ రన్ ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ అంజన్ కుమార్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రెటరీ డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ బీమ్ రావు, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, హనుమకొండ ఏసిపి నరసింహారావు, తదితరుల సమక్షంలో రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ చేపట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈ నెల 28 శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు మోడల్ రాకెట్ ను భద్రకాళి బండ్ నుండి ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో చారిత్రక వరంగల్ నగరం సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. అదేవిధంగా శనివారం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2:30 నుండి 4 గంటల వరకు నిర్వహించే సెమినార్ లో అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన వివిధ అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి సెమినార్ కు పరిమిత సంఖ్యలో అనుమతి కలదని అధికారులు తెలిపారు.

## మంత్రి సీతక్క దయవల్ల సొంత ఇంటి కల నెరవేరింది

### కన్నూరి వసంత నాగభూషణం



ఏటూరునాగారం. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సహాయం వల్ల ఇల్లు కట్టుకోగలిగమని కన్నూరి వసంత నాగభూషణం అన్నారు.నిరుపేదరికంతో జీవితంలో సొంతగా ఇల్లు కట్టుకుంటామని ఊహించుకోలేకపోయ మని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ,మంత్రి సీతక్క కృషి వల్ల ఇంది రమ్మ ఇల్లు లబ్ధిపొంది, శుక్రవారం రోజున గృహప్రవేశం చేస్తున్న సంద ర్భంగా కుటుంబం మంతా సంతోషాన్ని వ్యక్తం చేసారు. మంత్రి సీతక్క కు జీవితాంతం రుణపడి ఉంటామని నూరి వసంత నాగభూషణం అన్నారు.

# లెక్క... చెప్పాలి పక్కా

మొదటి పేజీ తరువాయి..

మైక్ సెట్ ఇలా ప్రతి దానికి ఎన్నికల సంఘం విధించిన పరిమితి దాటకుండా లెక్కలు చూపాల్సి ఉంది. నామినేష్ల పర్వం మొదలు ప్రచారం పూర్తయ్యే వరకు రోజు వారి లెక్కల నమోదులో అభ్యర్థులు పక్కాగా లెక్కలు చూపడానికి సిద్దం అయ్యారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా...

మున్సిపల్ ఎన్నికల అనంతరం గెలుపు, ఓటమితో సంబంధం లేకుండా పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల్లోగా ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాల్సి ఉంటుంది. లేదంటే కొన్నేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారు. ఇన్నాళ్లు ప్రచార పర్వంతో మునిగిన అభ్యర్థులు ఇప్పుడు ఖర్చు వివరాలు, నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారు. కొత్తగా బరిలో నిలిచిన వారు సినియర్ల సలహాలతో వివరాలు నమోదు చేసుందుకు సిద్దమయ్యారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### లెక్కకు మించి ఖర్చు...

పదవి దక్కించేందుకు పలు చోట్ల అభ్యర్థులు లెక్క కు మించి ఖర్చులు చేశారు. మాజీ కౌన్సిలర్లు మళ్లీ పాగా వేసుందకు , చైర్మన్ అభ్యర్థులు బరిలో నిలిచిన స్థానాల్లో ఖర్చు భారీగానే చేసినట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.అభ్యర్థి ప్రచారానికి వెళ్లేందుకు అభిమానంతో వచ్చే సొంత మనుషులు కరువడంతో పదుల సంఖ్యలో స్థానికులను పిలిపించారు. వారికి రోజుకు రూ 200 నుండి 500 వరకు చెల్లించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం , రాత్రి మిందు భోజనం తో కలుపుకొని రోజుకు 20 వేల నుండి 50 వేల వరకు , కొన్ని చోట్ల లక్ష కు పైగా ఖర్చు చేశారు. దీనికి తోడు రోజు వారీగా ప్రచారం ముగిసిన తరువాత మద్యం పంపిణీ షరా మమూలే. ఓటుకు నోటు కూడా కొందరు ఇచ్చినట్లు ప్రచారం కూడా జరిగింది. విచిత్రం ఏమిటంటే అభ్యర్థులు మాత్రం రోజుకు వెయ్యి నుంచి 1500 మించకుండా లెక్కలు చూపించేందుకు సిద్ధం కావడం గమనార్హం.

## నిట్ లో హీరో నిఖిల్, హీరోయిన్స్ నభ, సంయుక్త మేనన్



కాజీపేట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్, త్వరలో విడుదల కానున్న స్వయం భు చిత్ర బృందం వరంగల్ నిట్ ఆడిటోరియంలో విద్యార్థులతో ముచ్చటించింది. సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ, హీరోయిన్లు నభ నటేశ్, సంయుక్త మేనన్ , అభినవ్ గౌతం, కేకే శాంతి కుమార్ పాల్గొన్నారుఎ. విద్యార్థులతో జరిగిన ఇంటరాక్షన్ లో పెద్ద స్థాయి చిత్ర నిర్మాణ ప్రక్రియ పై లోతైన చర్చ నిర్వహించారు.



# ఏఎమ్మార్ కార్మికులకు వైద్య పరీక్షలు

### ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో కార్మికులకు గుండె పరిక్షలు

మల్హర్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల శ్రేయస్సు కోసం ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కార్మికులకు గుండె వైద్య పరీక్షలు నిర్వహిం





చారు. ఈ వైద్య పరీక్షలు ఏఎమ్మార్ మెడికల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ కు సంబంధించిన కార్డియాలజిస్ట్ వైద్యధికారులు కార్మికులకు గుండె పరిక్షలు నిర్వహించారు. కంపెనీ లో పని చేస్తున్న కార్మికుల శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ఏఎమ్మార్ కంపెనీ నిర్వహించిన వైద్య పరీక్షల పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ మెడికేర్ క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్, సిఎస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్ నారమల్ల నవీన్, ఏఎమ్మార్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాల్లో సిమెంట్ రోడ్లు కల్వర్టులు నిర్మించాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం ఐ.టి.డి.ఏ ఏపీవో వసంతరావుకి శుక్రవారం రోజున .ఆదివాసి గ్రామాలలో ఇంటర్నల్ సిమెంట్ రోడ్లు, కల్వర్టులు నిర్మించాలని మెమోరాండం శుక్రవారం రోజున అందించారు..ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల పరిధిలోని ఆలుబాక గ్రా,పం,ముత్తారం, సీతారాం పురం, కలిపాక గ్రామలలో కల్వర్టు,రోడ్డు నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని కోరారు.గత 50 సంవత్సరాల నుండి ఆయా గ్రామాలలో ఆదివాసీ ప్రజలు నివసిస్తూ ఉన్న కల్వర్టు ,రోడ్లు నిర్మించకుండా అధికార పార్టీ ,రాజకీయ పార్టీల నాయకుల చుట్టుప్రక్కల్లో రోడ్లు నిర్మిస్తున్నారని అన్నారు. ఆదివాసి గ్రామాలలో రోడ్లన్నీ గుంటలు, నిర్మానిష్యం గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ముత్తారం, సీతారాంపురం కలిపాక గ్రామాల చుట్టూ వాగులు ఉండటంతో వాగు దాటే సమయంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని బాధపడ్డారు.గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఆదివాసిలకు గ్యారంటీ లేని బ్రతుకులు పాలక ప్రభుత్వాలు కల్పించాయని దుయ్యబట్టారు.ఆదివాసి సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వాధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టిన నిమ్మకు



నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ముత్తారం కలిపాక గ్రామ ఆదివాసులకు కలవర్టు,రోడ్డు నిర్మాణ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకో లు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్శ కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,కుంజ సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



గణపురం రూరల్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.







### మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు


ములుగు ఫిబ్రవరి 28: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, లయన్స్ సభ్యులు ఈ సందర్భంగా వారు లయన్స్ క్లబ్ భవనంనకు కు స్థలం కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకవెల్లి త్వరగా స్థలం ఏర్పాటు అయ్యే విదంగా కృషి చేస్తాం అని అదేవిదంగా మున్సిపల్ తరుపున తమవంతు సహాయ సహకారాలు అందిస్తాం అని హామీ ఇచ్చిన చైర్మన్. ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మా వంతుగా కూడా మున్సిపాలిటీ పరిధిలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుంచు రమేష్, ట్రెజరర్ ఆడెపు రాజు,సానికొమ్ము రవీందర్ రెడ్డి, కొండి సాంబశివ, దొంతి రెడ్డి బలరాం రెడ్డి, మెరుగు రమేష్, సోమనర్సయ్య లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసిన సర్పంచ్ సరిత



మహాదేవపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ ఏల్పుల సరిత వెంకటేష్. ఇంటి ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరితా వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంఖల్పంతో ఉందని పేద ప్రజల కు ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఉపయోగపడతాయని ఆమె అన్నారు. మద్దులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి వార్డు సభ్యులు, కార్యదర్శి స్వాతి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

### మహా ముత్తారం ఎ.పి యం. గా బాధ్యతలు స్వీకరించిన గిరిబాబు



మహాముత్తారం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల ఐకెపి నూతన ఎ.పి. యం గా శుక్రవారం గిరిబాబు బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మండల ఐకెపి సిబ్బంది ఆయనకు షాలువతో సన్మానించి పూల బోకెలతో స్వాగతం పలికారు.

# గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలి

### పుష్కర ఘాట్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం /మంగపేట. ఫిబ్రవరి 27.మేజర్ న్యూస్ సూర్య: గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏటూరు నాగారం, మంగపేట మండలాలలోని చుంచుపల్లి , మల్లూరు, పోదుమూరు, రామన్నగూడెం, ముళ్ళ కట్ట పుష్కర ఘాట్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 2027 లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల సందర్భం





గా ములుగు జిల్లాలోని ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్ల నిర్మాణాలు, మరమ్మత్తు పనులు, భక్తుల కోసం ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్ర ప్రతిపాదనలను సిద్ధం చేసి వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ముఖ్యంగా ప్రతి ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు, లైటింగ్, మరుగుదొడ్లు, రవాణా మార్గం, పార్కింగ్ స్థలాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఇతర సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, తహసిల్దార్ రవీందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వరం హైదరాబాద్ బస్ సర్వీస్

**12 ఏళ్ల అనంతరం బస్సు సర్వీస్ పునరుద్ధరణ**

**అన్ని వర్గాలకు ఎంతో సౌకర్యవంతం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ**





గణపురం రూరల్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య:గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వరం హైదరాబాద్ బస్ సర్వీస్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.12 ఏళ్ల అనంతరం హైదరాబాద్ గణపురం బస్సు సర్వీస్ పునరుద్ధరించారు. శుక్రవారం నూతన బస్సు సర్వీసును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా





ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్ కృష్ణ కుమారి ఏ డి సి రౌతు మాణిక్యం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.





# త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి

### హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ను క్షేత్రస్థాయిలో సందర్శన



ధర్మసాగర్, ఫిబ్రవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య: వేసవి కాలం లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ లో గల 60 ఎం.ఎల్.డి , 20 ఎం ఎల్ డి నీటి శుద్ధీకరణ కేంద్రాలలో పర్యటించి వరంగల్ మహా నగరానికి, హన్మకొండ జిల్లాలోని గ్రామీణ ఆవాసాలకు తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించి నిర్వహణ తీరును ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా రా వాటర్ లభ్యత ను గురించి అధికారులను అడుగగా 7.9 టి ఎం సి ల నీరు ఎల్ ఎండి కరీంనగర్ నుండి అందుబాటులో ఉందని, సహజం గా 1 టి ఎం సి నీటి నిల్వలు అందుబాటులో ఉంటే కనీసం 3 నెలల పాటు నగర అవసరాలకు సరిపోతాయని, రిజర్వాయర్ లో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన కలెక్టర్ నగర పరిధి లో పునరుద్ధరించడానికి గల అవకాశాలను పరిశీలించాలని జిడబ్ల్యుఎంసి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ఫేజ్ 3 లో భాగం గా దేవాదుల నుండి ధర్మసాగర్ వచ్చే నీటి సరఫరా తీరును పరిశీలించి అక్కడి నుండి చేరే నీటి పరిమాణాన్ని అడిగి తెలుసుకున్నారు. నగరం లో గల ఫిల్టర్ బెడ్ లలో తాగునీటి సామర్థ్యం, రోజు పంపింగ్ అవుతున్న నీటి పరిమాణం, శుద్ధీకరణ జరుగుతున్న రా వాటర్ తో పాటు నీటి సరఫరా జరుగుతున్న పద్ధతి అడిగి తెలుసుకొని నీటి నాణ్యత ను నిర్ధారించే విధానాలను పరిశీలించారు, ల్యాబ్ లో ప్రత్యక్షం గా పర్యటించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామాంజనేయులు, ఎన్ ఐ టి మాజీ ప్రొఫెసర్ డా.పాండురంగారావు, ఇరిగేషన్ ఈ ఈ మంగీ లాల్ ,బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లు, భద్రతా చర్యల ను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తుండగా, కలెక్టర్ ప్రత్యక్షంగా హాల్లోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

భద్రపరిచే గది, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు తెరవడం వంటి ప్రక్రియలను తనిఖీ చేసి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డీఐఈఓ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుమన్, డిపార్ట్మెంటల్ అధికారి ఆజమ్లకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సేవలను తక్షణమే అందించాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# సీతారామచంద్ర స్వామి ఆలయంలో దొంగతనం

## రెండు తులాల బంగారు ఆభరణాలు అపహరణ

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ గుట్ట కింద గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం రాత్రి దొంగలు పడి స్వామివారి బంగారు ఆభరణాలు దాదాపు రెండు తులాల వరకు దొంగతనం జరిగినట్లు ఆలయ పూజారి కుడిశెట్టి వెంకటాచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బత్తిని రామారావు తెలిపారు. ఆలయ పూజారి, ఎస్సై కథనం ప్రకారం రోజు ఉదయం గుడిలో పనిచేసే సవన బోయిన జయమ్మ వచ్చి చూసేసరికి గుడి తాళాలు పగలగొట్టి ఉన్నాయని వెంటనే పూజారి వెంకటాచారికి తెలుపగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని లక్ష్మి అమ్మవారి పై గల నాలుగు గ్రాముల బంగారు చైను రెండు జతల మూడు గ్రాముల విలువ చేసే పుస్తెలు, ఉత్సవ లక్ష్మి అమ్మవారి మీద గల ఒక జత రెండు గ్రాముల విలువ చేశారు పుస్తెలు, గోదాదేవి మీద గల మూడు గ్రా ముల బంగారు చైను , మూడు గ్రాముల పుస్తెలు, సీతాదేవి పై గల రెండు జతల పుస్తకాలు మూడు గ్రాముల బంగారం మొత్తం 17 గ్రాముల బంగారం దాదాపు రెండు లక్షల 50 వేల విలువ గల ఆభరణాలు దొంగిలించబడ్డాయని గుర్తించారు. కేసు నమోదు చేసుకొని విచారణ



చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే

# ప్రజలకు మెరుగైన సేవలు

## కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, అందువల్ల వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్య పరిరక్షణ ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్, బరువు తదితర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు.

**త్వరలో మెగా వైద్య శిబిరం**

రాబోయే నెలల్లో నిపుణులైన వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పరిపాలనకు బలమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా. మాడ్గుసూదన్, బాబూరావు, డా. కుమారస్వామి, ఫణి కుమార్, డా. వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, రాధిక, స్వాతి, టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరయ్య, వైద్య బృందం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాత ఎల్లమ్మ గుడికి భూమి పూజ

### పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



రఘునాథపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మం డలంలోని గబ్బేట గ్రామంలో శ్రీమాత ఎల్లమ్మ గుడికి శుక్రవా రం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొని ముగ్గు పోశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో సర్పంచ్ ఉపేంద్ర అనిల్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, లోనే శ్రవణ్, వడ్లకొండ శివప్రసాద్, నారగోని కుమార్, గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ సభ్యులు



## చైర్మన్ కడకంచి బాలమణి
## వైస్ చైర్మన్ భూష పర్వతాలు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:జనగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో ఇటీవల గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ కడకంచి బాలమణి వైస్ చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్ లు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ లు పాల్గొన్నారు. ఈ బాధ్యతలు వేదమంత్రాలతో సన్నాయి వాయిద్యాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆ తర్వాత మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్రెడ్డి మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ రాష్ట్రంలో పురాతనమైన మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో జరగవలసిన అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ నూతన కౌన్సిల్ పట్టణ అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని అందుకోసం అత్యధిక నిధులు తీసుకువచ్చేందుకు అవసరమైతే ప్రభుత్వం మంత్రులతో మాట్లాడి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.కౌన్సిల్లో కౌన్సిలర్లు ప్రతి వార్డు అభివృద్ధి కోసం తోడ్పాటు ఇస్తామని తెలిపారు. ఈ తొలి సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ జనగామ ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం కేంద్ర నిధులతో అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ చైర్మన్ పదవి అనేది బాధ్యతగా ప్రజలు ఇచ్చిన వరంగా ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి కౌన్సిలర్ జనగామ పట్టణ అభివృద్ధికి తారతమ్య భేదాలు లేకుండా పట్టణ అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వతాలు,1 వ వార్డు:- సజ్జ దుర్గాప్రసాద్,2 వ వార్డు:- రామగల్ల విజయ్,3 వ వార్డు:- బూడిద జ్యోతి, 4 వ వార్డు:- మంత్రి సుమలత,5 వ వార్డు:- మిద్దెపాక భాస్కర్,6 వ వార్డు:- బుక్క



భరద్వాజ్,7 వ వార్డు:- సాజిద్ కమర్,8 వ వార్డు:- సందుపట్ల మంజుల,9 వ వార్డు:- గుడిగంటి వెన్నెల,10 వ వార్డు:- నీరటి రజిని,11వ వార్డు:- ఎనగందుల అనూష, 12వ వార్డు:- వంగ ఉమా,13 వ వార్డు:- పానుగంటి సువార్త,15 వ వార్డు:- మారబోయిన పాండు,16:- కడమంచి సుశీల రమేష్,18 వ వార్డు:- గోపగాని సుగుణాకర్,19 వ వార్డు:- దోర్నాల అనిత,20 వ వార్డు:- దామెర రమ,21 వ వార్డు:- మామిడాల రజిత,24 వ వార్డు:- గంగరబోయిన అనిత,25వ వార్డు:- పాముకుంట్ల ప్రసాద్,26 వ వార్డు:- సేవెల్లి మధుసుదన్,28 వ వార్డు:- మహమ్మద్ హఫీజ్ ఫాతిమా,30 వ వార్డు:- నరసింహారెడ్డి లోకమంతా రెడ్డి లు పాల్గొన్నారు.





# చిన్న పరిశ్రమల స్థాపన వారికి ఉద్యం రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు
## జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): ఉద్యం రిజిస్ట్రేషన్ పై అందరికీ అవగాహన ఉండాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించిన జరిగింది. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగాలపై ఆసక్తి ఉన్న వారు, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలనుకునేవారు ఉద్యమం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఈ సందర్భంగా నే రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు పొందాలంటే ఉద్యం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకుని ఉండాలని అన్నారు. సదస్సులో ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత, ఎలిజిబిలిటీ ప్రమాణాలు, ఆన్లైన్ అప్లై చేసే విధానం, లాభాలు (లోన్లు, సబ్సిడీలు, ప్రాధాన్యత టెండర్లు మొదలైనవి) గురించి వివరంగా వివరించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్న వ్యాపారాలు ప్రభుత్వం నుంచి సమగ్ర సాయం పొందడం, బ్యాంకు లోన్లు, సబ్సిడీలు, టెండర్లలో ప్రాధాన్యత వంటి ప్రయోజనాల కోసం సరైన దశలో ఉద్యం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకునేలా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఈడిసి మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## రూపుదిద్దుకుంటున్న కొండా రాజకీయ ప్రభ బండి
## తొలిసారిగా హైడ్రాలిక్ సిస్టమ్ తో ఏర్పాటు
## ఏర్పాట్లు పరిశీలిస్తున్న కొండా వర్గీయులు



గీసుగొండ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్(సూర్య): హోలీ పండుగను పురస్కరించుకొని 3వ తేదీన జరగనున్న కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు రాజకీయ ప్రభ బండిని కొండా వర్గీయులు సిద్ధం చేస్తున్నారు.సుమారు 55 ఫీట్ల ఎత్తుతో ప్రభ బండిని తయారు చేపిస్తున్నారు..అత్యంత ఎత్తులో రూపుదిద్దుకుంటున్న ప్రభ బండిని తరలించడానికి ప్రత్యేకమైన ట్రాక్టర్ డబ్బా(ట్రాలీ)ను హైడ్రాలిక్ సిస్టంతో తయారు చేయిస్తున్నారు.ప్రభ బండి తయారీకి సుమారు రూ.5లక్షలు ఖర్చు చేపిస్తున్నామని,ప్రభ బండి తరలింపుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.కాగా శుక్రవారం కొండా వర్గీయులు సామాజిక సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి,గీసుగొండ,కొమ్మాల,దస్రు తండా సర్పంచ్లు వీరగోని రాజ్ కుమార్,యమున ప్రవీణ్,అమృత బిక్షపతి, నాయకులు మాదాసి రాంబాబు,ధునికి కొమురయ్య తదితరులు ప్రభబండిని పరిశీలించారు.

# పేదింటి బిడ్డకు పెళ్ళికానుక

### కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### కార్యక్రమానికి హాజరైనఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : పేదింటి బిడ్డకు పెళ్ళికానుక అని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారంతొర్రూరు పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి, ఆధ్వర్యంలో పెద్దవంగర మండలానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 41 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 23,50,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.



అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు అత్యవసర వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక బలం చేకూర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి సహాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వానికి ఎన్ని అవరోధాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, వివిధ గ్రామ సర్పంచులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి గీత కార్మికుడు విధిగా రక్షణ కిట్లను ఉపయోగించాలన్నారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కల్లు గీత కార్మికులందరూ ఈ రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. తదనంతరం 419 మంది కల్లు గీత కార్మికులకు తగు సూచనలు చేస్తూ గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, డీపీఈఓ అనిత, ఏబీసీడీఓ రవీందర్, కెజికెఎస్ ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, వెనుకబడిన తరగతుల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో రాణించిన 5వ బెటాలియన్ సిబ్బంది

### 4వ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో 40 పతకాలు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): 4వ తెలంగాణా స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో 5వ బెటాలియన్ సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 40 పతకాలు సాధించి ఐదవ బెటాలియన్ గుర్తింపును పదిల పరుచుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న సిబ్బంది అత్యుత్తమ ప్రదర్శనతో బెటాలియన్కు కీర్తి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా 5వ బెటాలియన్కు చెందిన క్రీడాకారుడు పిసి -1440 డి.కళ్యాణ్ ఈత పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి 5 బంగారు పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. 5వ బెటాలియన్కు చెందిన పి సి -1268 బి.హనుమంతు కరాటే విభాగంలో వ్యక్తిగతంగా 5 పతకాలు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఆయన ప్రదర్శన అందరి ప్రశంసలు అందుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని బెటాలియన్ అదనపు కమాండెంట్ బి,సీతారం సిబ్బందిని శుక్రవా రం అభినందించి, వారి కృషి, పట్టుదల మరియు క్రమ శిక్షణను ప్రశంసించారు. క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రతిభ కనబరచాలని సూచించారు. 5వ బెటాలియన్ సిబ్బంది సాధించిన ఈ విజయాలు మొత్తం దళానికి ప్రేరణగా నిలిచాయని పెరుకోన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు అనిల్ కుమార్, శ్రీనివాస్ రావు, ఆర్ ఐ లు వెంకటేశ్వర్లు, సాయి బాబు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఆహార భద్రత చట్టం సమర్థవంతంగా అమలు కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.సమావేశంలో ఎంఎల్ఎస్ పాయింట్లు, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలకు బియ్యం పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని కలెక్టర్ ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది వివరాలు, పీడీఎస్ బియ్యం పంపిణీలో అక్రమాలపై నమోదైన కేసుల స్థితిగతులను జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి. వాజిద్ అలీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం డీలర్ల నియామకానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. పాత బియ్యం నిల్వల వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. వర్షాల కారణంగా హాస్టళ్లు, పాఠశాలల్లో ఎక్కడైనా బియ్యం దెబ్బతిన్నట్లయితే, వెంటనే ప్రత్యామ్నాయంగా నూతన బియ్యం సరఫరా చేయాలని, సంబంధిత వివరాలను జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్కు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎండి. వాజిద్ అలీ, జెడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఈఓ గిరిరాజు గౌడ్, ఎన్జీవో ప్రతినిధి డాక్టర్ అనితా రెడ్డి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ ఐఏఎస్ లను శుక్రవారం రోజున తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం . కార్యదర్శి కొప్పు ప్రసాద్, కోశాధికారి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు డా. జగదీశ్వర్, గణేష్, సంయుక్త కార్యదర్శి నరేష్, సోమ్లా కలిసి కలెక్టర్ గారికి పుష్ప గుచ్ఛాన్ని అందించారు అనంతరంఅసోసియేషన్ తరపున డైరీ 2026ను గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు. జిల్లాలో పరిపాలనా వ్యవహారాల్లో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు తమ పూర్తి సహకారం ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విధానాలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ గారు సూచించారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ధర్మసాగర్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను కలెక్టర్ తహసిల్దార్ సదానందం ను అడిగి తెలుసుకున్నారు. పహాణీ పత్రాలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్న



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఈజీఎస్, పాఠశాలల్లో అభివృద్ధి పనులు, తదితర వివరాలను ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మండలంలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పది లో ఉత్తమ ఫలితాల కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలంటే భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ , టీ అధికారులు, ఆర్, బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీకి వివరించారు. సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్నారని తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం





లేకుండా వేగంగా పూర్తి చేయాలని, రోగులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలోనే అందుబాటులోకి రానుందని తెలిపారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా నిలిచే ఆసుపత్రి ద్వారా వరంగల్తో పాటు పలు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. త్వరలోనే ఓపీ, ఐపీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఆసుపత్రికి సరిపడ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 24 అంతస్తుల భవనంలోని అన్ని ఫ్లోర్లలో తిరిగి జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ప్రధానంగా ఎమర్జెన్సీ సేవలు, 16 అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్న బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ లైన్, విద్యుత్ సరఫరా, నీటి పైప్లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్లు, ఔట్ పేషెంట్ డిపార్ట్మెంట్ సేవలు, ఆడిటోరియం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్లోనే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్,బి ఎస్సీ, రాఘవరెడ్డి, ఆర్ ,బి ఈ ఈరాజేందర్, ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రారెడ్డి, ఆర్ ఎం ఓ అశ్విన్ కుమార్, జిల్లా ఫైర్ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### విద్యార్థులే ఉపాధ్యాయులు అయినవేల

### వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

వర్ధన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు న్యాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో పాటు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని లక్ష్యా సాధన దిశగా కృషి చేయాలని వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కాగితపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యులుగా రామగిరి రాజేష్ ఖన్నా వ్యవహరించగా మండల విద్యాశాఖాధికారిగా కుదురుపాక సాత్విక్, జిల్లా విద్యాశాఖాధికారిగా కొండేటి శశి కిరణ్ వ్యవహరించారు. పదవ , తొమ్మిదవ తరగతి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించి





విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాగితపు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. భవిషత్ లో ఒక మంచి ఉన్నత స్థానానికి ఎదుగుటకు గోల్ ఏర్పరుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. న్యాయ నిర్ణేతలు గా ఉపాధ్యాయులు రోహిణి దేవి, మంజు సుప్రియ , నర్సింగ రావు లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రమణా రావు, అశోక్, కుమార స్వామి, మనుజేందర్ రెడ్డి, మదన్ మోహన్, దేవయ్య, రజని ప్రియదర్శిని, కళ్యాణి , సునీత, వెంకన్న, జయంజలి తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ కేటీపీపీ లో జై భీం డైరీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




గణపురం రూరల్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో జై భీం డైరీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ గారి చేతుల మీదుగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జై భీం డైరీ 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు వ్యవస్థాపకులు, సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆదేశాలతో కేటీపీపీ రీజినల్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి రాజేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం సూపరింటెండింగ్ ఇంజనీర్ (అడ్మిన్) మురళి మోహన్ కి జై భీం డైరీ క్యాలెండర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేటీపీపీ రీజినల్ కమిటీ సభ్యులు అల్లూరి సంపత్, అజ్మీర జయరాం, సింగారపు సురేష్, బెజ్జల రాజేందర్, గుర్రం నర్సయ్య, బీరెల్లి కొమురయ్య, జర్పుల సమ్మయ్య పాల్గొన్నారు. అలాగే మహిళా సభ్యులు ఎ. నిహారిక, గౌతమి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బ్యాంకిగ్ మరియు సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### ఆర్బిఐ ఎల్ డి ఓ యశ్వంత్ సాయి

మహాముత్తారం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మహాముత్తారం మండల కేంద్రంలో ఎంపీడీఓ నిశాంత్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కి ఆర్థిక అక్షరాశ్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా అర్బీఐ ఏ జి ఎం యశ్వంత్ సాయి మరియు భూపాలపల్లి జిల్లా ఎల్ డి ఎం తిరుపతి, యశ్వంత్ సాయి, మాట్లాడుతూ ప్రజలందరూ బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకుని, ఆర్థిక క్రమశిక్షణతో సురక్షితమైన లావాదేవీలు నిర్వహించాలని, రైతులు, మహిళలు, చిన్న వ్యాపారవేత్తలు,విద్యార్థులు బ్యాంకింగ్ రంగంలోని మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భూపాలపల్లి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ ముఖ్యంగా సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలపకూడదని, ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ లు జోడే బాలకృష్ణ,మారగోని రాజేష్,రత్నం నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు మరియు వార్డు సభ్యులు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దశదినకర్మకు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు



ఏటూరునాగారం. ఫిబ్రవరి 27.మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో ఇటీవల మరణించిన వావిలాల విజయ తండ్రి అనారోగ్య కారణం తో చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దశదిన కర్మ నిమిత్తము బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు తన వంతుగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాజీ పిఏసి హెచ్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా ,తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కర్ర రవీందర్, పులుసం పురుషోత్తం' కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వార్డు మెంబర్ గంప కిరణ్, ఎంపెల్లి రాజు, వావిలాల రాంబాబు, బట్టు రమేష్, వావిలాల రామ్ నర్సయ్య, రామటెంకి రాజకుమార్, స్థానిక మండల పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూరారం పాఠశాల విద్యార్థినికి ఎక్స్ లెన్సి అవార్డు



మహాదేవపూర్ ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: జనవరి నెలలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రహవీర్ స్కీం ఆన్ రోడ్ సేఫ్టీ అవర్ రెస్పాన్సిబిలిటీ అనే అంశంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో జరిగిన వ్యాసరచన పోటీలలో మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఉల్లాసన మండల స్థాయి విజేతగా నిలిచి ఎక్స్ లెన్సిఅవార్డును జిల్లా కేంద్రంలో లోని పాఠశాలలో జిల్లా విద్యాధికారి రాజేందర్, ఆర్టీవో సుందర్ లాల్ చేతుల మీద గా అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ లెన్సి అవార్డు నందుకున్న విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన సర్పంచ్



కాళేశ్వరం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేశారు. మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత పదిమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి ధరించాలి



## నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## గణపురంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ

## కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, రాహుల్ శర్మ,ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

గణపురం రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య:హెల్మెట్ తప్పనిసరి ధరించాలని నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో చక్రవర్తి హాస్పిటల్ వరంగల్, శ్రీకాంత్ మిత్ర బృందం, జర్నలిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణం పోయిన తర్వాత బాధపడినా ఉపయోగం లేదని. ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడతాయని స్పష్టం చేశారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునేవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఎవరైనా తన పేరు చెప్పినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.సింగరేణి, ఎఎంఆర్, జెన్ కో, మెగా వంటి సంస్థల ద్వారా మరిన్ని హెల్మెట్లు పంపిణీ చేయాలని కోరారు. చక్రవర్తి హాస్పిటల్ అధినేత డా. తరుణ్ రెడ్డి 200 హెల్మెట్లు అందించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. వ్యాపారవేత్తలు కూడా హెల్మెట్ పంపిణీలో భాగస్వాములు కావాలని సూచించారు.

### రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జనవరి నెలలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. చలానా భయంతో కాకుండా ప్రాణ భద్రత కోసం హెల్మెట్ ధరించాలని సూచించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వకూడదని సూచించారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 6,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు. జర్నలిస్టులు, ప్రైవేట్ వైద్యులు, శ్రీకాంత్ మిత్ర బృందం ప్రజల ప్రాణ రక్షణ కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

### హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ

అనంతరం వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో హెల్మెట్ లుధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందాని, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య జర్నలిస్టులు, చక్రవర్తి హాస్పిటల్ వైద్యులు, శ్రీకాంత్ మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ట్రాన్స్కో అధికారులు



కాటారం, ఫిబ్రవరి 27, మేజర్ సూర్య న్యూస్: సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా లోవల్టేజ్ ని అధిగమించడానికి మండలంలోని చింతకాని గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించారు. శుక్రవారం కాటారం ట్రాన్స్కో ఏడి రమేష్ ఆదేశాల మేరకు చింతకానిలో ఏర్పాటుచేసిన నూతన ట్రాన్స్ఫార్మర్ను చింతకాని గ్రామ సర్పంచ్ రేవెల్లి పద్మ సమయ్య లు ప్రారంభించారు. కొద్దిరోజులుగా గ్రామంలో లో వోల్టేజ్ సమస్య ఉండడంతో గ్రామ సర్పంచ్ ట్రాన్స్కో అధికారుల దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ట్రాన్స్కో అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు గా గ్రామస్తులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందల లక్ష్మారెడ్డి, బాబా, మాజీ ఎంపిటిసి కోసరి భాస్కర్,వార్డు సభ్యులు రవి, జేఎల్ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

మహాదేవపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ అప్పగించారు. మండలంలోని బొమ్మపూర్ కు చెందిన బండం సుశీల, మహదేవపూర్ కు చెందిన దొబ్బేట మహేష్, కాటారంకు చెందిన చింత రంజిత్ ల సెల్ ఫోన్లు పోగా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు స్థానిక పోలీసులు వాటిని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేసి బాధితులకు సెల్ ఫోన్ లు అంద జేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పున్నంతోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా సివిల్ సప్లైస్ డీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన రైస్ మిల్లర్స్



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా సివిల్ సప్లైస్ డీఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కృష్ణవేణి ని శుక్రవారం వారి కార్యాలయంలో ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్ పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న మిల్లింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని అధ్యక్షుడు బాధం ప్రవీణ్ కోరగా, దీనిపై డీఎం కృష్ణవేణి సానుకూలంగా స్పందించారు. అలాగే గన్నీ బ్యాగుల లెక్కలు, ధాన్యం మిల్లింగ్కు సంబంధించిన పరిపాలనా సమస్య లు, చెల్లింపుల ఆలస్యం, రవాణా నిల్వకు సంబంధించిన ఇబ్బందులు సహా మిల్లర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని డీఎం కృష్ణవేణి ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాధం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# మట్టి పాత్రలతోనే ఆరోగ్యం

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

మహాదేవపూర్, ఫిబ్రవరి 27.మేజర్ న్యూస్ సూర్య: మట్టి పత్రలతోనే ఆరోగ్యం మని జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అన్నారు,నేషనల్ గ్రీన్ కార్ప్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో మట్టి కుండల తయారి వర్క్ షాప్ ప్రారంభించారు. మహాదేవపూర్ బాలుర పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయు లు, బయోసైన్స్ జిల్లా ఫోరమ్ అధ్యక్షులు శ్రీ బి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమ్మరి వారితో కుండలం తయారీ విధానాన్ని విద్యార్థులకు స్వయంగా తయారు చేసి చూపించారు. విద్యార్థులు కుమ్మరి సారే (చక్రం) తిరిగే విధానాన్ని , కుండలు ఏ విధంగా తయారవుతున్నాయో స్వయంగా చూసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి బి . స్వామి మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టిపాత్రలు వాడాలని జిల్లా సైన్స్ అధికారి స్వామి తెలిపారు. ప్రాచీన కాలంలో ఇంట్లో ప్రతి వస్తువు మట్టితో తయారుచేసిన వంట పాత్రలు,నీటిని నిలువ చేసే పాత్రలు , ధాన్యమును నిల్వచేసే కాగులు పేర్పులు మొదలగు మట్టిపాత్రలు ఉపయోగించేవారని వివరించారు.మట్టి పాత్రల వల్ల ప్రజలందరికీ మంచి ఆరోగ్యంతో పాటు కుటీర పరిశ్రమలు బలపడేవని అన్నారు.నేటి సమాజంలో ఈ మట్టి పాత్రలన్నీ కనుమరుగై పోయి అల్యూమినియం, స్టీలు ఇత్తడి పాత్రలు ప్రతి ఇంట్లో వాడుతున్నారని ఆ పాత్రలు కరిగి నరాల సంబంధిత వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా పాత రోజుల్లో వాడినటువంటి మట్టి పాత్రలు వాడాలని కుమ్మరి వాళ్లకు ఉపాధి కల్పించాలని తెలియజేశారు. నిరాధరణకు గురౌతున్న ఎకో ఫ్రెండ్లీ చేతి వృత్తులను బలోపేతం చేసే దిశగా తాము చేసిన చిన్న ప్రయత్నం మట్టి కుండల తయారీ, వాడకం



ఇప్పుడున్న విద్యార్థులకు తెలియదని, వీరికి ప్రత్యక్ష అనుభూతితో కూడిన అవగాహన కల్పించే చిన్న ప్రయత్నమే మట్టి కుండల తయారి వర్క్ షాప్ అని బి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యతని ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడాలని గ్రామ సర్పంచ్ హసీనాభాను అన్నారు.కుమ్మరులు పోతుగంటి రాములు, పెద్దపల్లి మల్లయ్య,పెద్దపల్లి మధునయ్య మరియు గణపురం రాజులు కుమ్మరి సారె తెచ్చి దానిపై కుండలు, గురుగులు, రొట్టె పెంకలు కూరగుండిలు తయారు చేసే విధానాన్ని క్యాంపస్ లోని పాఠశాలల విద్యార్థులు ఆసక్తితో తిలకించారు.ఈ వర్క్ షాప్ లో సర్పంచ్ హసీనా భాను ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు, బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. కళ్యాణి,ఉర్దూ పాఠశాల హెచ్ ఏం యాస్మిన్ కుమ్మరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల సైన్స్ టీచర్స్ తిరుపతి రెడ్డి, వసుధప్రియ, లీలారాణి, పాఠశాలలకు చెందిన 32 మంది టీచర్స్ రాజయ్య, సమ్మయ్య, కోటేశ్వర్,అనిత, కవిత,షాజహా బేగం, శ్రీనివాస్,హోలీ పాషా, ఆజ్మత్ పాషా,రజిత,పీడీ పూర్ణిమ,సర్వర్ సుల్తానా, మూర్తి, శంకర్, సాంబయ్య గ్రామస్తులు దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.








## ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాల్లో సత్తాచాటిన చిట్యాల లిఖిత్ శ్రీ హర్ష



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్ : జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిట్యాల లిఖిత్ శ్రీ హర్ష అద్భుత ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్కు ఎంపికయ్యారు.ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక అయిన చిట్యాల లిఖిత్ శ్రీహర్షను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పలువురు లిఖిత్ శ్రీహర్షను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జివివి సత్యనారాయణ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..లిఖిత్ శ్రీ హర్ష మొదటి నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవారని,క్రమశిక్షణతో కూడిన కఠిన శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఇలాంటి విజయాలు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం సాధించిన లిఖిత్ శ్రీ హర్షను,అతనికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయ బృం దాన్ని, వారి తల్లిదండ్రులను అభినందించారు.విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి జయరాం,బి నాగమణి,సిహెచ్ఎస్ నరసింహారావు,రామకోటి, తల్లిదం డ్రులు చిట్యాల చక్రి-రోజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో పదవ తరగతి కీలక మైలురాయి
## ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్



రఘునాథపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ 2025-26 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి అనేది ఒక కీలకమైన మైలురాయి గా ఆయన అభివర్ణించారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే మంచి కెరియర్ ఏర్పడుతుందని తెలిపారు. ఓ క్రమంలో విద్యార్థులు పాఠశాలను వీడుతున్నామని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, రుద్రమదేవి, దారం శ్రీను, గడ్డం జయశ్రీ వినీల, సౌజన్య ప్రియ, పార్వతి, మల్లం శ్రీధర్, కట్టా రాజు, మోహన్ రావు, రవి, శశి కుమారి, సురేఖ, బాలరాజు, రాజయ్య, రేణుక, బాలు నాయక్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు

# మల్హార్ లో జోరుగా మద్యం షాపుల దందా

### వైన్స్ లో దొరకని బీర్లు బెల్టులో ఓవర్ రేట్
### అందిన కాడికి అదనపు బాదుడు
### క్వార్టర్ పై రూ 40 బీరు పై 40 రూపాయల అదనపు బాదుడు
### ప్రేక్షక పాత్రలో ఎక్సైజ్ శాఖ

మల్హార్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. అర్ధ రాత్రి సైతం మంచి నీళ్లు దొరకవేమో కానీ మద్యం మాత్రం ఫుల్ కాస్ట్లీ గా దొరుకుతుంది. ఎక్సైజ్ శాఖ ప్రేక్షక పాత్రలో ఉండడం సైతం పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు సేవించే కొన్ని బ్రాండ్లకు చెందిన మద్యం వైన్స్ లో విక్రయించకుండా బెల్టు షాపులతో సామాన్య మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఒక్కో క్వాటర్ పై రూ 40 బీరు పై 40 రూపాయల అదనపు బాదుడుతో మద్యం ప్రియుల నడ్డి విరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐబి, ఓసి, రాయల్ స్టాగ్, కింగ్ ఫిషర్ బీర్లను మద్యం ప్రియులు ఎక్కువగా ఇష్టపడుతారు. ఇదే అదనుగా వైన్స్ నిర్వాహకులు బెల్టు షాపులతో సిండికేట్ గా వ్యాపారం చేస్తూ వైన్స్ లో మద్యం ప్రియులు అడిగింది ఇవ్వకుండా బెల్టు షాపులను ఆశ్రయించేలా చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు తో పాటు చుట్టూ పక్కల గ్రామల్లో వీదికో మూడు బెల్టు షాపులు నడుపుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఇటువైపు కన్నెత్తి చూడని దుస్థితి నెలకొనడంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.బ్రాందీ షాప్ లో కింగ్ ఫిషర్ లైట్ బీరు 180 రూపాయలు ఉండగా బెల్ట్ షాపుల్లో 220 రూపాయలకు అంటే రూ.40 రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. రాయల్ స్టాక్ క్వాటర్ రూ.220 ఉండగా బెల్టు షాపులో మాత్రం రూ.260 అంటే రూ.40 అమ్ముతున్నారు. ఇలా ప్రతి బ్రాండ్ మీద ఒక్కో బాటల్ కు 40 రూపాయలు చొప్పున అదనంగా అమ్ముతూ మందుబాబుల జేబుకు



చిల్లులు వేస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగల్లోనే జరుగుతున్నప్పటికీ పట్టించుకోవలసిన అధికారులే ప్రేక్షక పాత్రలో ఉండడంతో దోపిడీ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. మద్యం దళారులు సిండికేట్ దందాలో ఆరితేరి పోగ మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. బ్రాందీ షాపులో దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో యదేచ్చగా అమ్ముతున్నారంటే సిండికేట్ దందా మూడు బీర్లు, ఆరు క్వార్టర్లుగా ఎంతలా విరజిల్లుతుందో చెప్పనక్కరలేదు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అధిక రేట్లకు విక్రయిస్తున్న బెల్టు షాపులపై కొరడా ఝులిపించాలని, వారికి ఆద్యం పోస్తున్న బ్రాండీ షాపులపై చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు అందుబాటులో అన్ని బ్రాండ్లు అందేలా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో

# హుండీ చోరీ

### హుండీలోని దాదాపు 15 వేల రూపాయలు

### దొంగలించిన దుండగులు

### పోలీస్ స్టేషన్లో ఆలయనిర్వాహకులు ఫిర్యాదు





ఏటూరునాగారం. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఓడ వాడలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ ని అపహరించారు. తెల్లవారుజామున ఆలయ నిర్వహకులు, స్థానికులు ఈ విషయాన్ని గుర్తించారు. ఆలయ తాళాలు పగలగొట్టి ఆలయంలో ఉన్న హుండీ ని దొంగలు అపహరించుకపోయి నారు. సమీపంలోని మహిళ రైతు వంగరి లక్ష్మి మిర్చి తోటలో హుండీ పగలగొట్టి అందులో ఉన్న దాదాపు 15 వేల రూపాయలు దొంగలు అపహరించ కపోయారని ఆలయ నిర్వాహకులు అంగాల వీరన్న విలేకరులకు తెలియప రిచారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం: షాపల్లి సర్పంచ్ సుభాష్ చంద్రబోస్

### మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని షాపల్లి సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామ ఐక్య





మహిళ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భవనం మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ మండల యాదగిరి గౌడ్ ఉప సర్పంచ్ మమతా రాజు వార్డు సభ్యులు లలితా ప్రభాకర్ ముస్తాఫా శివ ఉపసర్పంచ్ ఏపీఎం కుమారస్వామి మరియు మహిళా సంఘం సిసి నర్సింగం సిఏ మమత వివో అధ్యక్షురాలు తాళ్లపల్లి పద్మ మరియు గ్రామ పెద్దలు మహిళలు గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నారాయణ హై స్కూల్లో ఎస్ఎల్సీ కార్యక్రమం

గణపురం రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఎస్ ఎల్ సి కార్యక్రమం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు తమ విద్యా ప్రగతిని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో వివరిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ ఎస్ ఎల్ సి కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు బాధ్యతాభావాన్ని పెంచుతుందని విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని ముందుకు సాగేందుకు ఇది ఒక





ఉత్తమ వేదిక అని తెలిపారు.సమగ్ర అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. కరెస్పాండెంట్ పోతుగంటి శశిధరచారి మాట్లాడుతూ ఎస్ ఎల్ సి కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ప్రిన్సిపాల్ స్వప్న చారి కార్యక్రమాన్ని సమన్వ యం చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ సమ్మిరెడ్డి



మహాదేవపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మహాదే వపూర్ మండలంలోని కుదురు పల్లి గ్రామపంచాయతీ నూతన భవనానికి సర్పంచ్ చల్లా సమ్మిరెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రా మపంచాయతీ భవనం 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ట్లు సర్పంచ్ సమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు గ్రామంలో పంచాయతీ భవనానికి ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్ము రాజి యశోద రవి. వార్డు సభ్యులు మారబోయిన రాజు, మారబోయిన మౌనిక రాజశేఖర్, సోయం శశికాంత్. మాదరి మధుకర్. గోగుల నాగేందర్. గ్రామ కార్యదర్శి చల్లూరి ఇందిరా. వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ.గ్రామ సేవకులు కారోబార్ ప్రజలు పాల్గొన్నారు.

## రాపెల్లి కోట అంగన్వాడీ లో ఘనంగా ఈసీసీ డే కార్యక్రమం



మహాదేవపూర్ ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని రాపెల్లికోట అంగన్ వాడి కేంద్రంలో ఈసీసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కళ్ళ గట్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే. ఈ సి సి ఈ. డే. కార్యక్రమం టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించారు. అంగన్ వాడి కేంద్రంలో ప్రతి నెల పిల్లకు నేర్పించే అక్షరాలు, ఆటపాతల పై అవగాహన కల్పిస్తూ పిల్లల తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం కోసం ఈ సీసీ ఈ డే చేపడుతున్నట్లు టీచర్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గట్టయ్య, పిల్లల తల్లిదండ్రుల ముందు చిన్న పిల్లలు అంగన్వాడి కేంద్రంలో ఉన్న బొమ్మలతో పిల్లలకు ఉల్లాసం , ఆనందం కలిగించే బొమ్మలు ఆటలు ఆడించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, ఆయమ్మ జి.సమ్మక్క, పిల్లలు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 28 శనివారం ఉదయం 8 గంటలకు బంజారా సమాజ ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్, గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ నాయక్, అజ్మీరా సమ్మయ్య, జంపన్న, గడ్డం రాజు నాయక్, ఉపాధ్యక్షులు నంగవత్ భాస్కర్ నాయక్ పాల్గొననున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి, కోశాధికారి భూక్యా సురేష్ నాయక్, సహాయ కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్, కౌన్సిలర్ ఇస్లావత్ రాజు నాయక్, బానోత్ మహేశ్వర్, రాహుల్ నాయక్ తదితరులు హాజరుకానున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# పట్టా పాస్ బుక్ ఆర్ఓఎఫ్ఆర్ కలిగిన ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## - ఏడిఏ అజ్మీర శ్రీనివాస్



గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్( సూర్య): పట్టా పాస్బుక్ ఆర్ ఓ ఎఫ్ ఆర్ కలిగిన ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మహబూబాద్ ఏ డి ఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం రోజున గూడూరులోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అజ్మీర శ్రీనివాస్ రైతులకు పలు సూచనలను ఇచ్చారు .పంటల నమోదు కోసం వ్యవసాయ శాఖ శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా డిజిటల్ సర్వే చేపట్టినట్లు తెలిపారు. . ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని అన్నారు. సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు వలంటీర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. ఈమేరకు వలంటీర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గాజుల గట్టు గ్రామంలో వాలంటీర్ల ద్వారా రెవెన్యూ గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ వారీగా సబ్ సర్వే నెంబర్ వారిగా రైతులు ఏ పంట వేశారు, ఎప్పుడు వేశారు అని పంట వివరాలు ఈ డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో పంటల ఫొటోలు తీసి డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తారని . పంట నమోదు వివరాలతో కూడిన ఫొటోలు తీసి ప్రభుత్వ యాప్లో అప్లోడ్ చేయాల్సి చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి పంట దిగుబడిపై కచ్చితమైన అంచనా రావడమే కాకుండా, రైతులకు సకాలంలో పథకాలు అందుతాయని తెలిపారు. రైతులు సర్వే నంబర్, రైతుల వారీగా పంట ఫొటోలు తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ గుండెంగా ఏఈఓ మధు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి శోభ యాత్రను విజయవంతం చేయాలి

## - సొసైటీ మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ పిలుపు



గార్ల, 27 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ, జయంతోత్సవాల ముగింపు శోభ యాత్ర మహా సభను విజయవంతం చేయాలని సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లమూడి దుర్గా ప్రసాద్ పిలుపినిచ్చారు. శుక్రవారం గార్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఇల్లందు మార్కెట్ కమిటీ తాజా, మాజీ చైర్మన్ లు భానోత్ రాంబాబు నాయక్, భూక్యా నాగేశ్వరరావు నాయక్, మండల సర్పంచ్ లతో కలిసి "సేవాలాల్ ముగింపు జయంతోత్సవాల" పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. నేడు (శనివారం) ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని సింగరేణి గ్రౌండ్ లో ఆదివాసీ ముద్దు బిడ్డ ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరుప తలపెట్టిన సంత్ సేవాలాల్ జయంతి ముగింపు ఉత్సవాల్లో..కుల మతాలకతీతంగా, అభిమానులు, శ్రేయోభిలాషులు జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల, బుద్దారం, పుల్లూరు, మర్రిగూడెం, చిన్న బంజారా తండ, ముల్కనూర్, గోపాలపురం, మద్దివంచ, పినిరెడ్డి గూడెం, పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం, బాలాజీ తండ, శేరిపురం సర్పంచ్ లు భానోత్ పార్వతి హతీరామ్ నాయక్, రమేష్, బాబురావు, రాంసింగ్, మోతి లాల్, వెంకట్రావ్, భారతి, ప్రమీల, వీరన్న, రామ్ సింగ్, వీరభద్రం, భారతి లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును పరామర్శించిన ఎంపీ





లింగాలఘణపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల లింగాలఘణపురం మండలం వడిచర్ల--కొత్తపల్లి గ్రామాల మధ్య బైక్పై వెళ్తున్న ఆంజనేయులును అతివేగంగా వచ్చిన ఒక ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. ఆసుపత్రికి చేరుకున్న ఎంపీ,ఆంజనేయులు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్రే రిపోర్టులను స్వయంగా పరిశీలించిన ఆయన, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. "ఏ మాత్రం అధైర్యపడవద్దు, ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం" అని ఆంజనేయులుకు ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం ఆంజనేయులు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. జర్నలిస్టులకు అండగా ఉంటామని, అవసరమైన పక్షంలో మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

## - సిఐ సూర్యప్రకాష్, ఎస్సై గిరిధర్ రెడ్డి





గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్( సూర్య): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని సిఐ సూర్యప్రకాష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాఎస్పి శబరిష్ ఆదేశాల మేరకు, గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ సూర్య ప్రకాష్ ఎస్సై గిరిధర్ రెడ్డి లు హాజరై ప్రజలకు రోడ్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డుప్రమాదాలు జరుగుతాయని రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని ఆ కుటుంబంలో బాధను ఎవరు తీర్చలేరని ఆదుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని హెల్మెట్ ధరించడం వల్ల చలాన్ల నుండి తప్పించుకోవడం మే కాదని హెల్మెట్ ప్రమాద సమయంలో మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధమని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలనే ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## - సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్





గార్ల, 27 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) పరిసరాల పరి శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని గార్ల మేజర్ సర్పంచ్ భానోత్ పార్వతి హతీరామ్ నాయక్ అన్నారు. మండల కేంద్రం జీవంజిపల్లి వీధుల్లో సర్పంచ్ శుక్రవారం తమ సిబ్బంది తో కలిసి స్వయంగా తిరిగి పరిశీలించారు.. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షానికి వరద నీరు సైడు కలవాల్లోకి చేరి, ఎక్కడికక్కడ నిలిచి దుర్వాసనతో పాటు దోమలు, పాములు ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు చెప్పిన వెంటనే సర్పంచ్ స్పందించింది. పక్కనే ఉన్న బిల్ కలెక్టర్, ఆ ప్రాంత సూపర్ వైజర్ పిడమర్తి దాసు కు తమ సిబ్బందితో పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. దాసు సూచన మేరకు సిబ్బంది వెంటనే పనుల్లోకి జారుకున్నారు. రోడ్లకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ, సైడు కాలువల్లో నిలిచిన మురికి నీటిని తొలగిస్తున్నారు. అక్కడే ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ చుట్టూ ఉన్న గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించే పనుల్లో నిమగ్నమైయ్యారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న



దంతాలపల్లి,ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సపాయి కార్మికులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ -- ఈ మూడు లక్ష్యాల వెనుక కనిపించని శ్రమ పారిశుద్ధ (సఫాయి) కార్మికులదే. తెల్లవారుజామున గ్రామం మేల్కొనే లోపే చెత్తాచెదారం, డ్రైనేజీలు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను కాపాడే ఈ కార్మికులు నేడు తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య, సామాజిక సమస్యల మధ్య జీవిస్తున్నారని,పని భారం రోజు రోజుకూ పెరుగుతోంది. కానీ జీతాలు మాత్రం పెరగడం లేదు. కొన్ని చోట్ల నెలల తరబడి వేతనాలు ఆలస్యమవుతున్నాయి. టీఏ, డీఏ, అలవెన్సులు లేవు. చేసిన పనికి సరైన పారితోషికం లేకపోవడం వల్ల కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నాయి. పిల్లల చదువు, వైద్యం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది.రక్షణ పరికరాలు లేకుండా మురికి నీరు, ప్రమాదకర వ్యర్థాలు, విషపూరిత వాయువుల మధ్య పనిచేయాల్సి రావడం వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోంది. చేతి తొడుగులు, మాస్కులు, బూట్లు లేకుండా డ్రైనేజీలు శుభ్రం చేయడం కేవలం కష్టం కాదు,అది మానవ గౌరవానికి సంబంధించిన అంశం. చెత్తలో గాజు ముక్కలు, సూదులు ఉండటం వల్ల గాయాలు, అంటువ్యాధులు సాధారణమవుతున్నాయి. అయినప్పటికీ ఆరోగ్య బీమా, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు.పండుగల సమయంలో అందరూ కొత్త బట్టలు ధరించి సంతోషంగా గడిపే వేళ, గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం చిరిగిన దుస్తులతో గ్రామాన్ని శుభ్రం చేస్తూ ఉంటారు. రోడ్ల పై మనం నడిచే పరిశుభ్రత వెనుక వారి చెమట చుక్కలున్నాయి. అందరూ నిద్రలో ఉన్న వేళ, వారు నిద్రలేని రాత్రులు గడిపి గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్నారు.అందువల్ల ప్రభుత్వం తక్షణే పారిశుద్ధ కార్మికుల జీతాలను పెంచాలని,సకాలంలో వేతనాల చెల్లింపును హామీ చేయాలని,టీఏ, డీఏ, ప్రమాద భత్యం వంటి అలవెన్సులు మంజూరు చేయాలని,రక్షణ పరికరాలు (గ్లవ్స్, మాస్కులు, బూట్లు) తప్పనిసరిగా అందించాలని,ఆరోగ్య బీమా మరియు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని,కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారి జీవన స్థిరత్వాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.గ్రామాలను శుభ్రంగా ఉంచే చేతులను గౌరవించడం సమాజపు నైతిక బాధ్యతని,పారిశుద్ధ కార్మికుల గౌరవం కాపాడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులునెమ్మది నాగమ్మ,సోమారపు మల్లమ్మ,కృష్ణ, మహంకాళి శిరీష,కొక్కు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ల సహకారంతో

# గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి

- ఎంపీడీవో సింగరపు కుమార్
- ముగిసిన వార్డు సభ్యుల ఐదురోజుల శిక్షణ తరగతులు
- వార్డు సభ్యులకు భోజన సదుపాయం అందించిన ఆకుతోట సతీష్



నెల్లికుదురు ఫిబ్రవరి27మేజర్ న్యూస్(సూర్య) గ్రామాలలో సర్పంచులతో పాటుగావార్డు మెంబర్ల సహకారంతో మరింత అభివృద్ధి చెందాలని ఎంపీడీవో సింగరపు కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గతనాలుగు రోజులుగా నిర్వహించి చివరి రోజుగ్రామపంచాయతీ వార్డు సభ్యులకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలులో ప్రజలకు ఎలా వర్తింపచేయాలి,ఏ విధంగా అభివృద్ధి చేయాలంటూ నిర్వహించిన శిక్షణ తరగతులు నేటితో ముగిసాయి. వార్డుసభ్యులను ఉద్దేశించి ఎంపీడీవోమాట్లాడుతూ ఈ ఐదు రోజులశిక్షణను



గ్రామాలు అభివృద్ధి పరచడానికికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలుప్రజలందరికీ చేరేలా న్యాయబద్ధమైన పాలన అందించాలని అన్నారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులఐదు రోజుల శిక్షణలో భాగంగా వార్డు సభ్యుల భోజన సదుపాయాలు కాంగ్రెస్ సీనియర్ యువనాయకులు ఆకుతోట సతీష్ అందించడం అభినందనీయమని అన్నారు.ఐదు రోజుల శిక్షణ విజయవంతంగా ముగింపుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రమేష్ బాబు హాజరై ఎంపీ ఓ పద్మతో కలిసి వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు, భోజనసదుపాయాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ వెంకటేష్, సతీష్, రాజేష్,శ్రీను, రాజు యాదవ్,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- సీతానగరం గిరిజన ఉన్నత పాఠశాలలో

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు






గూడూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధన చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా బి రాకేష్ పదవ తరగతి, డిడిగా టి రాకేష్ పదవ తరగతి, పి ఒ గా బి సుభాష్ పదవ తరగతి, ఏటీడీవో గా జి రవీందర్ పదవ తరగతి, ఏసీఎంఓ గా ఈ బాలు పదవ తరగతి, విద్యార్థులు వ్యవహరించారు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు సంతోషంగా వ్యవహరించి తమ అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారని విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉత్తమ బోధనను అందించిన వారిలో ప్రథమ బహుమతి బి ప్రవీణ్( గణితం) ద్వితీయ బహుమతి బి జయంత్ ( గణితం) తృతీయ బహుమతి బి రుద్ర సాయి లో అందుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ డబ్ల్యు ఓ బాలాజీ అబ్జర్వర్గా బద్రులాల్ శ్రీలత లు వ్యవహరించారు.

# జిల్లా పరిషత్ సీఈఓగా పదోన్నతి పొందిన సరిత మేడంకు సన్మానం





కొడకండ్ల, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)జనగామ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తూ సీఈవోగా పదోన్నతి పొందిన సరిత మేడం ను శుక్రవారం కొడకండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. వార్డు సభ్యుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆమెను స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ తదితరులతో కలిసి సురేష్ నాయక్ సరిత మేడంను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ గతంలో కొడకండ్ల ఎంపీడీవో గా పనిచేసిన సరిత మేడం కొడకండ్ల మండల అభివృద్ధికి తినలేని కృషి చేయడం జరిగిందని, విధుల పట్ల అంకితభావం తో పనిచేసే ఆమె సీఈవోగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కొడకండ్ల ఎంపీడీవో గా పని చేస్తూ డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన నాగ శేషాద్రి సూరిని కూడా సురేష్ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం వంశీకృష్ణ, అందే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం..!

- భీమదేవరపల్లిలో పంచాయతీరాజ్ పనితీరుపై విమర్శలు
- విధుల పట్ల నిర్లక్ష్యం... ప్రజల్లో అసంతృప్తి
- సమయపాలన లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు?
- పర్యవేక్షణ పేరుతో గైర్హాజరు ఆరోపణలు!
- కొత్త కలెక్టర్ జోక్యం కోరుతున్న గ్రామీణ ప్రజలు





భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలో పంచాయతీరాజ్ శాఖ అధికారుల విధుల నిర్వహణపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, పనుల పర్యవేక్షణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సిన అధికారులు కార్యాలయానికి సక్రమంగా హాజరుకాకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఎక్కువసార్లు అటెండర్లు తప్ప ఇతర సిబ్బంది కనిపించకపోవడం గమనార్హం. డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ వంటి కీలక సిబ్బంది సమయపాలన పాటించడం లేదనే



ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ పర్యవేక్షణ పేరుతో కార్యాలయానికి దూరంగా ఉంటున్నారనే మాట వినిపిస్తున్నప్పటికీ, ప్రస్తుతం మండలంలో పెద్దగా అభివృద్ధి పనులు సాగడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో అధికారులు నిజంగా ఫీల్డ్‌లో ఉన్నారా, లేక విధులకు గైర్హాజరవుతున్నారా.. అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను తెలియజేయలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు స్పందించి, సబ్‌డివిజన్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై విచారణ చేపట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అధికారులు సమయానికి కార్యాలయానికి హాజరై ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిర్లక్ష్య అధికారులపై కలెక్టర్ దృష్టి సారించాలి**

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్‌పాయ్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల పనితీరును సమీక్షించి, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల పనితీరుపై నిరంతర సమీక్ష నిర్వహించి, బాధ్యతాయుతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటే పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజా కేంద్రీకృత పరిపాలన అందించాలని కలెక్టర్‌ను కోరుతున్నారు.

## ఘనంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక దినోత్సవం

బచ్చన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పిఆర్ డి) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మామిడాల రాజేశ్వరి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల రక్షణ కోసం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం చేస్తున్న కృషిని వారు



వివరించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ ఎన్ పి ఆర్ డి కార్యకర్తలు మరియు దివ్యాంగులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులకు రావాల్సిన సంక్షేమ పథకాలు, పెన్షన్లు, రిజర్వేషన్ల అమలుపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. బచ్చన్నపేటలో రాజేశ్వరి నేతృత్వంలో మహిళా విభాగం చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు బైరగోని మహేష్,మండల క్రియదారి గొడుగు రాజమణి, ఎన్ పి ఆర్ డి గ్రామం కొడవటూరు అధ్యక్షులు మిన్నలాపురం భాస్కర్, మరియు కేసిరెడ్డిపల్లి అధ్యక్షులు తాళ్లపెల్లి రాకేష్,బిక్షపతి, శ్రీనువాస్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుపనులు ప్రారంభించిన ఎర్రబెల్లి దిలీప్ రావు



నెల్లికుదురు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని పీజీ తండాలోనిఇటుక బట్టి వద్దనుండి బూరుగుమల్ల ఊరువరకుమాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమంజూరు చేయించిన జనరల్ నిధులతో శుక్రవారంఎర్రబెల్లి దిలీప్ రావు బీటీరోడ్డుపనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యంరాకపోకలుసాగుతున్న దారిలో ప్రయాణం ప్రమాదకరంగా మారకూడదని అన్నారు. ఈ రోడ్డుకు1.2 కోట్లతో నిర్మాణం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు గుగులోతు స్రవంతి భాస్కర్ నాయక్,గుగులోతుమోహన్ నాయక్,మాజీ వార్డు మెంబర్లుజాటోత్ జయరాం, ఆంగోత్ శ్రీను, తండాపెద్దలు యాకూబ్, నరసింహ, వెంకన్న,రేవంత్ కుమార్, గణేష్, సంతోష్, దేవిలాల్, శ్రీను,మంగు,దేగల కుమారస్వామి,రాజేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్





కేసముద్రం,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉప్పరపల్లి రోడ్ లో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కేసముద్రం మునిసిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ వు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఒకటవ వార్డ్ కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,జిల్లా నాయకులు నీలం దుర్గేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండి అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, కౌన్సిలర్లు బానోత్ బధ్య-విజయ, ధారావత్ కిషోర్, నాయకురాలు బండి సుజాత,నాయకులు అల్లం గణేష్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బోగొజు నాగేశ్వర చారి, వేణుగోపాల చారి, శ్రీరామోజు జగదీశ్వర్, తంగేళ్లపల్లి భాస్కర్, వెంకట్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సుమన్, బానోత్ బాలు నాయక్, నరేష్,శ్రీను, పూజారులు ఆరెందుల ప్రభాకరాచారి, భోజనపల్లి సత్యనారాయ ణ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తుకు పెట్టుబడి

## - విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఉపాధ్యాయులకు వేతనాలు "ఎక్కువ"అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది అనుచితం

## - డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్



కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య) : నిన్న విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది వాస్తవాలకు విరుద్ధమైనది. అని శుక్ర వారం రోజున డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల. భాస్కర్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుంది. అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను "ఎక్కువ" గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుంది అని జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది. అందువల్ల జీతాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను "అత్యధికం"గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదుఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేది. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు. నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలి. సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదు అది దేశ భవిష్యత్తులో పెట్టుబడి. సరైన గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభా వంతులు,తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వృత్తి స్థిరత్వం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం ఈ మూడు అంశాలు కలిసే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుంది. తక్కువ వేతనం, అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచుకోవడానికి ఆసక్తి చూపరు. ఫలితంగా విద్యా రంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఉంటుంది. ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారాఅనడంఅర్థరహితం అవగాహన రాహిత్యం సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేకందాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సం రాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపాధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానిని డి టి ఎఫ్ సంఘం వ్యతిరేకిస్తుందనీ హెచ్ ఎమ్ పోస్టులకు యాభై శాతం నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామనీ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్థవంతంగా నడపగలరు అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపాధ్యాయుల పోస్టులను కేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారు. అలాగే కొనసాగించడం సమంజసం. అలాగే కొనసాగించాలని కోరుతున్నాము. ఎమ్ ఆర్ ఓ ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్నతులుఈ మార్పును డి టి ఎఫ్ సంఘం వ్యతిరేకిస్తుందనీఉపాధ్యాయుల అర్హతల నిర్ణయ అధికారం ఎన్‌సిటిఇ కి ఉంది దానిని ఎలా మార్పు చేస్తారు. ఉపాద్యాయుల అర్హతలకు సంబంధించి అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు.. తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల .భాస్కర్ డిమాండ్ చేశారు.

# నెల్లుట్ల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





## - ఉపాధ్యాయులుగా మారి అలరించిన విద్యార్థులు

లింగాలఘణపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం "స్వయం పరిపాలన దినోత్సవం" అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ ఉత్సవంలో విద్యార్థులు కేవలం ఉపాధ్యాయులుగానే కాకుండా, విద్యాశాఖ ఉన్నతాధికారుల బాధ్యత లను కూడా స్వీకరించి మెప్పించారు. జిల్లా విద్యాశాఖాధికారి,బండారి సిద్ధార్థ, మండల విద్యాశాఖాధికారి ల్,పేరబోయిన రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,కడారి సింధు ,ఫిజికల్ డైరెక్టర్,నల్ల ప్రవీణ్ వీరంతా తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మొత్తం 17 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులను బోధించారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి: షాపురం సాత్విక్,ద్వితీయ బహుమతి కొయ్యడ చందు, తృతీయ బహుమతి నర్సింగ శ్రీవిద్య,కన్సోలేషన్ బహుమతులు, కడారి హరిణి, దేవర కరణ్,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ బాలల భవిష్యత్తులోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని, విద్యార్థులు చదువు అనే నిచ్చెనతో అత్యున్నత శిఖరాలను అధి రోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నీతి, నిజాయితీ, పట్టుదలతో శ్రమించి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కుర్రెముల లత, ఉపాధ్యాయులు శ్రీలత, కుందా జ్యోతి, పార్నంది సుకుమారి, మహిపాల్ రెడ్డి, అనిత, మల్లేశ్, గోర్సింగ్, కమలాకర్, మహ్మద్ షకీల్ మొహియుద్దీన్, సర్గం ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు.



# వాన కొండయ్య దేవస్థానం కమిటీ నూతన చైర్మన్‌గా చెన్నూరి నర్సింగరావు



దేవరుప్పుల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ పరిధిలోని శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా చెన్నూరి నర్సింగరావు ను శుక్రవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీ వైస్ చైర్మన్ గా పాముకుట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా సుడిగేల మల్లేష్ కోశాధికారిగా దరగాని కృష్ణను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పంతం సోమన్న పెద్ది సందీప్ నక్క భాస్కర్ సుడిగాల నరేష్ కాశబోయిన యాకన్న కాశబోయిన మల్లేష్ భాషిపాక ఉప్పలయ్య ఒంగూరి వెంకన్న పడమటింటి కుమార్ భాషిపాక అశోక్ భాషిపాక అభిషేక్ పడకంటి శ్రీకాంత్ పడకంటి నరసింహాచారి రేషపల్లి శ్రీమాన్ జంపాల నవీన్ పైండ్ల సుధాకర్ పైండ్ల అంజయ్య దొంటిక మహేష్ ఎలకపెల్లి బాలయ్య తోట రవి ఎడ్ల సోమ నరసయ్య కాడబోయిన వినోద్ కుమార్ రేషపల్లి వంశీ జిట్టే సంపత్ నల్ల రమేష్ నల్ల ఉపేందర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అజ్మీర విజయ్ జాటోత్ వీరన్న మూడ రవి బానోత్ నవీన్ గిట్ల ఉమేష్ ఉత్తెపు రవి బిట్ల ఉమేష్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల యాకయ్యకు నివాళులు

## - కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఎరుకల యాకయ్య శుక్రవారం పరమదించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో వారి వెంట నర్ర సోమశేఖర్ నీలారపు వేణు యాదవ్ కారుపోతుల యాదగిరి పలుసం నరసింహ పెద్ది వెంకన్న వార్డు మెంబర్ కారుపోతుల సందీప్ ఉప్పుల సామ్రాట్ దుంపల సంపత్ జోగు కిరణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కొడిమల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత స్వర్ణప్రశనా కార్యక్రమం

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : వేద ఆయుర్వేధిక్ పంచకర్మ వెల్నెస్ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ అంజిరెడ్డి ఉచిత స్వర్ణప్రశనా శిబిరాన్ని లండన్ కిడ్స్ ప్రీస్కూల్ సిద్దిపేట రోడ్ మెడికల్ కాలేజీ ఎదురుగా జనగాం వద్ద 28/02/2026 నిర్వహిస్తున్నారు .ఉదయం 07:00 నుండి ఉదయం 09:00 వరకు.ప్రతి నేల పుష్యమి నక్షత్రశీ రోజున ఇస్తారు. 6 నెలల నుండి 16 సంవత్సరాల వయస్సు వారికి వర్థిస్తుంది. పిల్లలో కందరములు మరియుఎముకల పటిష్టకి,మేధశక్తికి కి ,జీర్ణ శక్తి పెంపొడిస్తుంది. శరీరం యొక్క రంగు మరియు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. ఈ సేవను తండ్రి కొడిమల సత్తిరెడ్డి జ్ఞాపకార్థంగా ప్రారంభించగా, డా. అంజిరెడ్డి ఈ కార్యక్రమాన్ని జీవితాంతం కొనసాగించాలనే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. లండన్ కిడ్స్ ప్రీస్కూల్ సిద్దిపేట రోడ్ మెడికల్ కాలేజీ ఎదురుగా జనగాం. ముంధుగా బుకింగ్ కోరకు 9000097686.సంప్రదించండి అని పేర్కొన్నారు

# అమరవీరుల స్ఫూర్తి త్యాగమూర్తుల ఆశయాలను ముందుకు తీసుకపోతా

## - మూడవ వార్డు కౌన్సిలర్ బూడిది జ్యోతి గోపి





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: జనగామ మున్సిపల్ మొదటి సమావేశానికి మూడవ వార్డు సిపిఎం కౌన్సిలర్ బూడిది జ్యోతి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహులు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి సిపిఎం కార్యకర్తలు నాయకులు వెంటరాగా మున్సిపల్ కార్యాలయం వరకు కాన్వాయ్ బైక్ ర్యాలీ నిర్వహించి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ రాచరిక పాలనకు వ్యతిరేక దిక్కారం జనగామ అంటేనే పోరాటం జనగామ అంటేనే ఉద్యమాలు చైతన్యంతో కూడిన ప్రాంతం జనగామ అని ఈ మున్సిపల్ ఎన్నికలలో పోరాటాల పార్టీ ఉద్యమాల పార్టీ సిపిఎం నుండి కౌన్సిలర్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉన్నదని నన్ను ఎన్నుకున్న మూడో వార్డు ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటానని అమరవీరులు త్యాగదనుల పోరాట స్ఫూర్తితో నా వార్డు సమస్యలతో పాటు జనగామ పట్టణంలోని 30 వార్డుల సమస్యల పరిష్కారం కోసం పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడతానని కౌన్సిల్ సభ్యులు అందరం కలిసి మెలిసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారం మరియు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారం తీసుకొని పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, ఎండి హజారుద్దీన్, పొత్కనూరి ఉపేందర్, కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి బాల్న వెంకట మల్లయ్య, బత్తిని నరసింహులు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రమావత్ మీర్య నాయక్, మాజీ కౌన్సిలర్ బొట్ల సుగుణ, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, పగిడిపల్లి బాలమణి, బూడిది ప్రశాంత్, పాము శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంతం సాయి ప్రసాద్, సిపిఎం నాయకులు పాము కృష్ణమూర్తి, గుండె మల్లేష్, ఆడెపు రాంమల్లయ్య, ధరావత్ మహేందర్, డివైఎఫ్ఐ నాయకులు చింతకింది అజయ్, కుర్రెముల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కొలుపుల భాస్కర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి నజీమా, మూడో వార్డు సిపిఎం శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, మహిళా సంఘం నాయకులు బైరగోని సుజాత, మలిపెల వాణి, సిఐటియు నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్, కచ్చ గళ్ళ వెంకటేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన



దేవరుప్పుల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఈసిసిఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చింత రవి ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. అనంతరం సూపర్వైజర్ ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి లబ్ధిదారులు బాలామృతం, కోడిగుడ్లు, తీసుకొని అర్హులైన వారందరూ అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్ వార్డు సభ్యులు చింత లక్ష్మి మరాటి నర్సమ్మ కొండయ్య మారేపల్లి స్వాతి మురళి గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి అంగన్వాడి టీచర్లు దుద్దుల నిర్మల గాదరి రాములమ్మ నారెడ్డి దేవేంద్ర ఆశ వర్కర్ మహమ్మద్ పర్వీన్ పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.



# మితిమీరిన వేగం అత్యంత ప్రమాదకరం

## - ఎస్సై రమేష్ బాబు
## - అరైవ్‌బి అలైవ్ కార్యక్రమంతో వాహనదారులకు అవగాహన



నెల్లికుదురు ఫిబ్రవరి 27మేజర్ న్యూస్ (సూర్య): అరైవ్‌బిఅలైవ్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు మితిమీరిన వేగం అత్యంత ప్రమాదకరమని ఎస్సై చిర్ర రమేష్ బాబుతెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలోఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకువార్డు మెంబర్లకు అరైవ్‌బిఅలైవ్ కార్యక్రమంపై అవగాహనకల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూమద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండాత్రిబుల్స్ పోవద్దని,రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ అతి వేగాన్ని నియంత్రిస్తూ సమాన వేగంతో సురక్షితమైన ప్రయాణాన్ని చేయాలని సూచించారు.రోడ్డు నియమాలు తెలియనివారు వాహనాలు నడిపినట్లు అయితేతెలిసినవారు వారికి అవగాహన కల్పించాలనిఅన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోలింగన్న, రాము పోలీసు బృందం, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆత్మ బంధువు ప్రొఫెసర్ బియ్యల జనార్ధన్ రావుకి మండల కేంద్రంలో ఘన నివాళులు అర్పించిన ఆదివాసీలు



కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య) ప్రొఫెసర్ బియ్యల జనార్ధన్ రావు 24 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమనికి ఆదివాసీ సంఘ నాయకులు ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కొత్తగూడ మండల కేంద్రంలో బియ్యాల జనార్ధన్ రావు విగ్రహానికి స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ బియ్యాల జనార్ధన్ రావు 1955 అక్టోబర్ లో కిషన్ రావు-అంజనమ్మ దంపతులకు జన్మించాడు.1983లో కాకతీయ యూనివర్సిటీలో చదువు పూర్తి చేశాడు గిరిజన భూముల పరాయికరణ అనే అంశంపై పరిశోధన చేసి 1985 లో పీహెచ్ డి పట్టా పొందిన తొలి గిరిజన వ్యక్తి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా చేరి ఆ తర్వాత కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రధాన అర్చకుడిగా పనిచేశాడు 62 జాతీయ సదస్సులో అమెరికా జర్మనీ ఆస్ట్రేలియా వంటి దేశాలలో ఆదివాసీల సమస్యలపై గళం విప్పాడు. 11 అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించాడు.1993-1995 మధ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ న్యూఢిల్లీ పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఎంపిక అయ్యాడు. 1993-1995 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి ఉద్యమాలు 1/70 చట్టం ఏజెన్సీ ప్రాంత సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టి ఆదివాసులకు స్వయంపాలనపై అనేక వ్యాసాలు రాశారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణపై వివక్ష అణిచివేత గురించి అనేక రచనలు చేశాడు ప్రొఫెసర్ జయశంకర్ తో కలిసి అమెరికాలో జరిగిన తానా సభలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యతపై ప్రసంగించాడు. తన జీవితం మొత్తం ఆదివాసుల కోసం వారి సంక్షేమం కోసం పనిచేసి ఆదివాసుల ఆత్మబంధువుగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు.ఈకార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి,సిద్దబోయిన సంజీవ్ రావు, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు,పూనేం సందీప్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లేల సారయ్య ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి కల్తీ వీరాస్వామి (బొట్టు),ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ, డా.వాసం వీరాస్వామి, కల్తీ ఎల్లయ్య, పెనక ప్రభాకర్,బంగారి ఆదిలక్ష్మి,ప్రజా ప్రతి నిధులు వజ్జ సారయ్య, ఇర్ప రాజేశ్వర్ రావు, గుమ్మడి సమ్మయ్య,సుంకర బోయిన మొగిలి, రూప్ సింగ్,కంగాల నాగేశ్వర్ రావు, సొలం వెంకన్న రంజిత్ ప్రశాంత్ రెడ్డి,నెహ్రూ అశోక్,సుమన్,పాల్గొని నివాళిలు అర్పించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

## - ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి,కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక- రాజు ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్డు నెంబర్ తనుగుల సందీప్ ,తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర-రాజేందర్ ,చవుళ్ళ పెల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్ ,రాజయ్య సమ్మయ్య, తుమ్మల పల్లి మనోహర్ ,టెంకురాల రామారావు ,కుసుంబ రాము ,దిలీప్, కుమారస్వామి, రణధీర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నిందితులను కఠినంగా శిక్షించాలి




నల్లబెల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్టు ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపపత్రం పంపించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అత్యంత విషాదకరమైన రెండు నెలల చిన్నారిని కాలితో తన్ని హత్య చేసిన అగ్రవర్ణాల పెత్తందారులను గుర్తించి చట్టబద్ధంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని, ఆ బాలిక కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉచితంగా నిర్మించి ఇవ్వాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన సంఘటన సమాజం మొత్తం విషాదంలో ముంచెత్తింది ఇట్టి సంఘటనపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని సమగ్ర విచారణ చేపట్టి దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని గౌరవ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గారికి హృదయపూర్వకంగా వేడుకుంటున్నాము అగ్రవర్ణాల పెత్తందార్ల వారి యొక్క పెత్తనాన్ని చలాయించుటకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలపై జరుగుతున్న దాడులను ముక్తకండంతో ఖండించాలని రాజ్యాంగంలో పేర్కొన్నటువంటి జీవించే హక్కును కాలరాయడం ఎంతవరకు సబబు అని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పరికిరత్నం అన్నారు. సభ్య సమాజంలో జరుగుతున్నటువంటి ఈ సంఘటన విషాదాంతం నిందితులు ఏ పార్టీ వారైనా చట్ట పరంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం కఠినమైనటువంటి శిక్షలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కందిక రమేష్, యుగేందర్ శ్రీనివాస్, రత్నాకర్, రవి తదితరులు పాల్గొన్నారు

# ఇండ్లపై హైటెన్షన్ లైన్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం

మహబూబాబాద్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలోని బీసీ కాలనీలో ఇండ్లపైగా వెళ్లుతున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను మార్చాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇండ్లపై ఉన్న హైటెన్షన్ లైన్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రస్తుతం గ్రామానికి ముగిచెర్ల జగ్గయ్య తండా ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోందని, రాత్రి సమయంలో రెండు నుండి మూడు గంటలపాటు విద్యుత్ నిలిపివేయడం వల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కాబట్టి బేతోలు గ్రామం 6వ వార్డుకు మహబూబాబాద్ టౌన్ నుంచి నేరుగా విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భూక్య రాంజి, షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, అనపర్తి మదన్, గూగుల్ కిషన్, సిరికొండ కృష్ణ, షేక్ జావిద్, గుగులోతు సోమ్లా, ఏనుగంటి వెంకన్న, కోటేష్ పాల్గొన్నారు.



# కొడకండ్ల మండల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## - ముఖ్య అతిధిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



కొడకండ్ల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 12,10,116/- విలువైన కళ్యాణలక్ష్మి -- షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా, 45 మంది లబ్ధిదారులకు రూ. 18,00,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి -- షాది ముబారక్ పథకం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. అలాగే అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు..అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగవంతంగా సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, సంబంధిత అధికారులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో హైమస్ లైట్లు ప్రారంభించిన ఎస్సై రాజు



కొడకండ్ల, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండల కేంద్రంలో నీ పోలీస్ స్టేషన్ లో ఏమ్మెల్యే నిధుల నుంచి ఏర్పాటు చేసిన హైమస్ లైట్లు ను స్తానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ స్థానిక ఎస్సై తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లో ఏమ్మెల్యే యశస్వి నీ రెడ్డి సహకారం తో మరిన్ని లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో స్తానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, వార్డ్ సభ్యులు ,పోలీస్లు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకకు హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి




నల్లబెల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య,నల్లబెల్లి మండల కేంద్రంలో కారుణ్య జ్యోతి హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలో ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సిల్వర్ జూబ్లీ వేడుకను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యా విలువలను తెలియజేస్తూ ఉన్నత విద్యలో ఆర్థికంగా మీ వెంట ఉంటామని భరోసా ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలి దశ ఉద్యమం ప్రారంభం అయినా సంవత్సరం స్కూల్ ప్రారంభించబడిన సంవత్సరం ఒకటే అని తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమం గురించి మరియు తన విద్యాభ్యాసాన్ని విద్యార్థులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్,వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీరుకుళ్ళలో సిద్ధ లింగేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ఆత్మకూరు ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ శివారులో నెలకొన్న శ్రీ సిద్ధ లింగేశ్వర దేవాలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు. భూమిలో నుంచి వెలువడ్డ సిద్ధ లింగేశ్వరునికి గతంలో తాత్కాలికంగా షెడ్డు వేసి నిల్వ నీడ కల్పించారు. గత రెండు సంవత్సరాల కిందట భూమి లోపల నుండి పైకి తేలి గ్రామస్తులైన కొందరికి కనబడడంతో సిద్ధ లింగేశ్వర అని పైకి తీసి పూజలు నిర్వహించారు .అప్పటినుంచి ప్రధాన రహదారి పక్కన తాత్కాలికంగా షెడ్డు నిర్మించి పూజలు నిర్వహిస్తున్నారు .గ్రామ పుర ప్రముఖులు మాజీ సొసైటీ చైర్మన్ కడారి రఘునాథ రావు ఆధ్వర్యంలో భూమి పూజ ను చేపట్టారు వేద పురోహితులు కొమ్మనపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పురోహితులు బ్రహ్మాచారి వద్దేవరం గోపి వద్దేవరం బాబు వేదమంత్రోచ్చరణల మధ్య శిలాన్యాసం నిర్వహించారు. ఈ శిలాన్యాస కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కడారి రఘునాథరావు, బొంపెల్లి రాజు ,వెన్నపురెడ్డి రాజిరెడ్డి ,తాటిపర్తి మోహన్ రావు ,సర్పంచ్ తడక నీరజ -శ్రీనివాసు ,తాటిపర్తి కిషన్ రావు ,మాజీ ఎంపీటీసీ శంకర్, మాజీ సర్పంచులు ఉడుత సంగీత- మహేందర్ ,హర్షం బలరాం ,దగ్గు సమ్మరావు ,తాటిపర్తి కిషన్ రావు, యువకులు, యువజన సంఘాల సభ్యులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు



# స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన పదవ తరగతి విద్యార్థులు



ఇనుగుర్తి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన శైలజ ఇటీవలే గుండెపోటుతో మరణించగా ఆమె దశ దినకర్మ నాడు తనతో కలిసి పదవ తరగతి చదువుకున్న ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాల 2009-2010 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం శైలజ కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె చిన్న కుమార్తె వర్షిణి పేరున 70,000/- రూపాయలను సుకన్య సమృద్ధి యోజన పథకం క్రింద తపాలా కార్యాలయంలో ఖాతాను తెరిచి నగదు జమ చేశారు.కాగా ఆమెకు పెద్ద కుమార్తె సారిక కలదు. ఈ సందర్భంగా ఎండి రహీం మాట్లాడుతూ శైలజ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2009-2010 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



దేవరుప్పుల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ పరిధి శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడల యశస్విని రెడ్డికి దేవదాయ శాఖ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సంపత్ కుమార్ చార్యులు దేవాదాయ కమిటీ చైర్మన్ పెద్ది రమేష్ గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వానకొండయ్య ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఎంపికైన చెన్నూరి నర్సింగరావు మండలంలోని కడవెండి రెవెన్యూ పరిధిలోని దేవునిగుట్ట తండా గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన కమిటీని శుక్రవారం కడవెండి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా చెన్నూరి నర్సింగరావు, వైస్ చైర్మన్‌గా పాముకుట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సుడిగాల మల్లేష్, కోశాధికారిగా దరగాని కృష్ణలను ఎంపిక చేశారు. వీరితో పాటు పంతం సోమన్న, పెద్ద సందీప్, నక్క భాస్కర్, సుడిగాల నరేష్ సహా మొత్తం 34 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు

## - ఎస్ఐ మాలోత్ సురేష్




నర్సింహులపేట ఫిబ్రవరి 27 సూర్యా మేజర్ న్యూస్. విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు ఎస్ఐ మాలోత్ సురేష్.తెలంగాణ ప్రభుత్వం రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. ప్రతి ఒక్కరూ రక్షణాత్మక డ్రైవింగ్ పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలం అని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.మండలంలోని పెద్ద నాగరం ప్రాథమిక పాఠశాలలో స్క్రీన్ ఏర్పాటు చేసి స్థానిక ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు,ప్రజలు,వాహన డ్రైవర్ లను ఈ క్రింది సూచనలు తప్పకుండా పాటించాలని మన ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయి. వేగం కాదు, సురక్షిత ప్రయాణమే ముఖ్యము అని సూచించారు.పోలీసు ల ప్రధాన సూచనలు.మితమైన వేగంతో వాహనం నడపాలి.హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.మద్యం సేవించి వాహనం నడపకూడదు.మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలి.రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలి.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు -- ప్రమాదాలు పెరిగి మృతుల సంఖ్య అధికం రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# 21వ వార్డులో అంగన్వాడీ కేంద్రం సందర్శించిన కౌన్సిలర్ జరీనా బేగం





మహబూబాబాద్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): వెంకటేశ్వర బజార్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని 21వ వార్డు పరిధిలో స్థానిక వార్డు కౌన్సిలర్ జరీనా బేగం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, త్రాగునీరు తదితర వసతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రంలో ఎదురవుతున్న సమస్యలను పాఠశాల యాజమాన్యం కౌన్సిలర్ దృష్టికి తీసుకురాగా, ఆమె సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమానికి ముందు పాఠశాల హెడ్‌మాస్టర్ ఎం. రమేష్ కౌన్సిలర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ పి. కనక మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27మేజర్ న్యూస్ : జనగామ జిల్లా కేంద్రంలో జయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జనగామ పట్టణ పరిధిలోని హన్మకొండ రహదారిలో దేవి థియేటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై, హాస్పిటల్ డాక్టర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా నూతన హాస్పిటల్ ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ప్రత్యేకంగా జనగామ జిల్లా ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన వైద్యం అందేలా జయ హాస్పటల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువతకి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు.జయ హాస్పటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్లు మాట్లాడుతూ హాస్పిటల్లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము సిద్ధమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, విశ్వసనీయ సేవలతో జయ హాస్పటల్ ప్రజలలో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు.ప్రజల సహకారంతో ఈ ఆసుపత్రిని ఈ ప్రాంతంలో ప్రముఖ వైద్య సంస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని హాస్పటల్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం భాస్కర్,కల్లూరి సతీశ్,మహేశ్వరం శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, బాల్నీ రాజు, చిన్న పాల్గొన్నారు.

## నిదానమే ప్రధానం

### – ఎస్సై సాయి కుమార్ పిలుపు




గార్ల, 27 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) రోడ్ల మీద వాహనాల పై ప్రయాణం చేసే వారు నిదానమే ప్రధానంగా వాహనాలు నడపాలని, సురక్షతంగా గమ్యం చేరుకోవాలని ఎసై బీ సాయి కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి సమయంలో రెండో దఫా "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మండల పరిధి సీతంపేట పంచాయతీ కేంద్రంలో వాహన దారులతో పాటు ఆ ప్రాంత ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలతోనే అత్యధికంగా మరణాలు సంబవిస్తున్నాయన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్, హెల్మెంట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, ట్రాఫిక్ రూల్స్ తెలిసి ఉండాలన్నారు. మద్యం సేవించ వద్దని, సేల్ ఫోన్ లో మాట్లాడొద్దని, తాగి డ్రైవింగ్ చేయడం నేరమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ విష్ణు, హోంగార్డులు రాము, శ్రీను లతో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### – వంగర ఎస్ఐ దివ్య

### – ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య): రహదారి ప్రమాదాలను తగ్గించి డ్రైవర్లలో భద్రతా అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా వంగర ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరిస్తూ, వాహనాల ఫిట్‌నెస్, బ్రేకులు, లైట్లు సరిగా ఉన్నాయో లేదో తరచూ తనిఖీ చేసుకోవాలని తెలిపారు. అనంతరం డ్రైవర్లను స్థానిక శరత్ మ్యాక్సి విజన్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డా. మమత, డా. అంజలి, పోలీస్ సిబ్బంది కూన యాదగిరి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షల శిబిరం





జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: జనగామ పట్టణ కేంద్రంలో డిజి ఆదేశాల మేరకు మరియు వరంగల్ సిపి ఉత్తర్వులతో, రాజ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని సన్రైస్ హాస్పిటల్ లో కంటి పరీక్షల శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భరత్, ఎస్ఐ రతీష్, ఎస్ఐ చెన్నకేశవులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లను లక్ష్యంగా తీసుకుని కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రాత్రి డ్రైవింగ్, దుమ్ము, కాలుష్యం వంటి కారణాల వల్ల కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వారికి తెలియజేశారు.శిబిరంలో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించి వారికి అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. చూపు లోపం ఉన్న వారికి తక్షణమే కళ్లద్దాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేసి పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం మరియు రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించబడతాయని తెలియజేయడం జరిగింది.

## బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం కార్యక్రమం

### – బచ్చన్నపేట మండలంలో విస్తృత అవగాహన



బచ్చన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో బాల్య వివాహ విముక్తా భారత్ ప్రచార రథం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా చేపట్టి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రచార రథం ద్వారా గ్రామాల వారీగా తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలపై ప్రజలకు వివరణ ఇవ్వబడింది. బాల్య వివాహం చట్ట విరుద్ధమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల బోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం -- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం నేరమని తెలియజేశారు. అనుమానాస్పద బాల్య వివాహాల సమాచారం సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు అందించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి, "బాల్య వివాహాలకు నో చెప్పుదాం బాలల భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోడూరి లావణ్య , అశోక్ లు పిలుపునిచ్చారు.బాల్య వివాహ విముక్తా భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గురైన జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులను పరామర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ ): జనగామ ఇటీవల లింగాల గణపురం మండలం వడిచర్ల మరియు కొత్తపల్లి గ్రామం మధ్యలో బైక్ పై వెళ్తున్న జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు అతివేగంతో పరిగెడుతున్న ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ ఆంజనేయులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. దిగులు పడొద్దు మెడికల్ సంబంధించిన ఐదు లక్షల వరకు బిల్లులు ఏమైనా ఉన్నప్పటికీ ప్రభుత్వం ద్వారా వాటి చెల్లించే విధంగా సహాయపడుతానని ఆయన తెలిపారు. అంతేకాకుండా హాస్పటల్ సంబంధించిన డాక్టర్లతో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తీసిన ఎక్స్రేలను డాక్టర్లు ఎంపీ గారికి చూపించారు. క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంపి మాట్లాడుతు,ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.